

# చాకలివాడు

బి. విద్యాసాగర్

ఆఫీసుకు టైమవుతున్నది. గబగబా భోజనం చేసి, గుడ్డలు మార్చుకుందామని పెట్టె తెరిచాను. ఒక ప్యాంటు, షర్టు తీసి తొడుక్కుందామంటే, వాటికి చిరుగులు ఉన్నాయి. మరొక జత తీసి చూసినా, అవీ అలాగే ఉన్నాయి. నాకు ఒళ్లు మండిపోయింది. ఈరోజు ఆఫీసుకు పోవాలంటే, మాసినబట్టలే వేసుకు వెళ్లాలి ! అంతకంటే గత్యంతరం లేదు. ఈరోజు అయినా చాకలివాడు బట్టలు తీసుకువస్తాడని ధైర్యంగా ఉన్నాను. కాని వాడు రాలేదు. చెప్పినరోజున బట్టలు తీసుకువస్తే, వాడి గొప్పతన మేముంది ?

మా చాకలివాడితో చాలా ఇబ్బందిగా ఉంది. గుడ్డలు వేస్తే, పదిహేను రోజులుదాకా తీసుకురాడు. అదయినా, వాడింటిచుట్టూ పదిసార్లు ప్రదక్షిణచేస్తే కానీ రావు .... వాడిపేరు నారాయణట ! వాడు భగవంతుడు అయితే, వాడింటి చుట్టూ ప్రదక్షిణ చేస్తే కొంత పుణ్యం వస్తుంది. కానీ వాడు వట్టి సామాన్యమానవుడు.

నేను, ఆ క్రిందటిరోజు ఆ నారాయణ ఇంటికి వెళ్లి రేపు బట్టలు తీసుకురమ్మని గట్టిగా చెప్పి వచ్చాను. అయినా తీసుకురాలేదు. అదే నా బాధ !

గత్యంతరంలేక ఆరోజు మాసిన బట్టలతోనే ఆఫీసుకు వెళ్లాను. లోగడ ఒకసారి 15 రోజుల దాకా చాకలి బట్టలు తీసుకురాలేదు. నాకు వళ్లు మండి, వాడింటికి వెళ్లి కేకలేసి వచ్చాను. కానీ నా కేకలు, దబాయింపులు వాడిమీద ఎటువంటి ప్రభావం కలిగించినట్లు లేదు. ఈ జీవితం ఒక సినిమాలాంటిదైతే, నిముష నిముషానికి, వాడింట్లో నేను ప్రత్యక్షమయి, ఆ నారాయణకు గట్టిగా వినిపించేటట్లు 'పవర్ ఫుల్' డైలాగులు చెప్పి వాడిచేత భరతనాట్యం చేయించేవాడిని. లేదా, నేనొక మాంత్రికుడినయి వుంటే, "ఔరా ! నీ కెంత సాహసం !" అని ఒక్కసారి 'విలన్' లాగా కొరకొర చూసి, వాడు హడిలిపోయేటట్లు చేసి, వాడిచేత, నాపని ముందు అయిపోయేటట్లు చేయ

—47 వ పేజీ చూడండి

గలను. కానీ, సినిమాలో జరిగే (లేక జరిపే) వింతలు నిత్యజీవితంలో జరిపించటం అంత తేలికయిన పనేమీ కాదు. అందువలన నేను యింట్లో కూర్చుని స్వగతంలో ఏమి అనుకున్నా లాభంలేదు. సాక్షాత్తూ ఆ శ్రీమన్నారాయణమూర్తి యింటికి మరొక్కసారి వెళ్లి దర్శనం చేసుకుంటేనే కానీ, మా గుడ్డలు యింటికి చేరేటట్లు లేవు.

ఇక చేసేదేముంది ! మళ్లీ వాడి యింటికి వెళ్లి వచ్చాను. ఈసారి లోగడకంటే గట్టిగానే మాట్లాడి వాడు ఒక దారికి వచ్చేటట్లు చేశాను. "బాబ్బాబు! మీరు కోపగించుకోకండి ! మీ గుడ్డలు యింకో అరగంటలో తీసుకువస్తాను" అన్నాడు.

అదేమి విచిత్రమో, వాడు చెప్పినట్లు గుడ్డలు ఆరోజు మా యింటికి చేరినాయి. నేను గర్వంగా మా ఆవిడవంక చూశాను. "చూశావా ! నామాటంటే యెంత హడలో ?" అన్నాను.

"ఏడిచినట్లే ఉంది ! చూడండి ! ఈ గుడ్డలు యెలా ఉతుక్కు వచ్చాడో !" అంది మా ఆవిడ.

"ఏమి ! ఏమి జరిగింది ?" అన్నాను ఆదుర్దాగా.

"మీ చొక్కా నిలువుగానూ, అడ్డంగానూ చక్కగా చింపుకు వచ్చాడు. నా చీర అంచు చక్కగా బద్దలుకొట్టుకు వచ్చాడు. ఇంకేమి కావాలి చెప్పండి ?" అంది శ్రీమతి.

"వాట్ !" అని ఒక్కసారి కళ్లజోడులో నుంచి యెగాదిగా మా ఆవిడవంక, చాకలివాడివంకా చూసి, ఒక్కసారి 'సెట్' మీద పోర్షన్ మరచి పోయిన హీరోలాగా "ఇప్పు డేమి చేద్దామంటావ్ ?" అన్నాను ప్రశ్నార్థకంగా మా ఆవిడ వంక చూస్తూ.

"ఏమిటి చేయడం అంటారేమిటి ! వీడిని మాన్పించి యింకొక చాకలివాడిని కుదర్చండి. మీ ఆఫీసులో చాకలివాళ్లు ఎవరూ లేరూ ?" అంది గుడ్డల నన్నింటినీ పరీక్షగా చూస్తూ.

శ్రీమతి చెప్పింది బాగానే ఉంది. కానీ, మరొక చాకలివాడుమాత్రం సరిగ్గా గుడ్డలు తీసుకు వస్తాడని నమ్మకమేమిటి ? ఒకవేళ తెచ్చినా, గుడ్డలు సరిగ్గా (అంటే, శాల్తీలు గల్లంతు కాకుండా, గుడ్డలు చింపకుండా) తీసుకువస్తాడని నమ్మక మేమిటి ? చాకలివాళ్లు అందరూ ఈ విషయంలో ఒకటిగానే ఉంటారని నా నమ్మకం. అదే బయటికి వ్యక్తంచేశాను.

"నీకు పిచ్చికానీ, మరొక చాకలివాడిని పెట్టినా వాడు మాత్రం గుడ్డలు తీసుకురావడంలో ఆలస్యం చేయడని నమ్మకం ఏమిటి ?" అన్నాను.

"అలా గయితే, వాడికే గుడ్డలు వేసి, చక్కగా అన్నీ చింపించుకోండి" అంటూ ఒక చొక్కా బయటికితీసి చూపించింది.

ఈ చాకలివాడు గణితశాస్త్రజ్ఞుడులాగా ఉన్నాడు. లెక్కలలో మనం నేర్చుకునే + గుర్తులాగా, చక్కగా, నిలువుగా, అడ్డంగా ఉండేటట్లు చింపుకు వచ్చాడు. నాకు వళ్లు మండిపోయింది.

"ఏమిటోయ్ ! ఇలా గుడ్డలు చింపుకువస్తే, మాకు గుడ్డలు ఉతకనక్కరలేదు. వేరే ఎవడికైనా వేసుకుంటాము" అన్నాను గట్టిగా యిల్లు ఎగిరిపోయేటట్లు (నో, నో, పెంకులు అవీ సరిగానే ఉన్నాయి. ఊరికే అన్నాను.)

"మీరే. అలాగంటే, యెలా చెప్పండి ! మీ

# చాకలివాడు

17వ పేజీ తిరువాయి

చొక్కా బాగా పాతది. అందువలన చిరిగి ఉంటుంది. అంతేకాని నాకు గుడ్డలు చిరిగిపోయేటట్లు బండకేసి బాదటం అలవాటు లేదండి" అన్నాడు వినయంగా.

వాడు చెప్పింది కొంతవరకు నిజమే ననిపించింది. నా చొక్కా పాతదికాబట్టి, చిరిగిపోయి ఉంటుంది అని మనస్సును సరిపెట్టుకున్నాను. కాని మా ఆవిడ వంక "ఏమి చేద్దామంటావు ?" అన్నట్లు ఒకసారి చూసేటప్పటికి "చూస్తారేమిటండీ ! గట్టిగా డబాయించక" అనే భావం 'దాని' కళ్లలో కనిపించి, ఒక్కసారి మళ్లీ పుంజుకుని,

"అయితే నా చొక్కా పాత. దంటావు ? చాలు చాల్లే ! ఎవరన్నా వింటే నవ్విపోతారు. అది కుట్టించుకుని మూడు నెలలు కాలేదు" అన్నాను

---

భార్యాభర్తలమధ్య రాజకీయాలపై కీచులాటలువస్తే ఎలా ఉంటుందో అక్కడ చేరిన స్త్రీలు చర్చించుకుంటున్నారు.

"ఏం సుశీలా నువ్వు కాంగ్రెసువాదివి, మీ ఆయన కమ్యూనిస్టూ కదా మీరు ఎలా నెట్టుకొస్తున్నారు." ఒకరు అడిగారు.

"ఓష్ అంతేకదా! ఇద్దరం కలిసి కొత్త పార్టీ పెడుతున్నాము!"

రాజేశ్వరి (టి. నగర్)

---

బింకంగా. (మనలో మాట అది కుట్టించి ఏడాది దాటిపోయిందిలెండి ! అయినా చాకలివాడితో నిజం ఎందుకు చెప్పాలి ? ఏమంటారు ?)

"అదేమిటండీ ! అలా అంటారు ! ఇది మీరు కుట్టించుకుని ఏడాది దాటింది. ఇన్నాళ్లనుంచి మీ యింటి బట్టలు ఉతుకుతున్నాను. నా కామాత్రం తెలియదంటారా ?" అన్నాడు.

సరే ! ఇక వాడితో పోట్లాడి లాభం లేదనిపించింది. అందుకని కాస్త రాజీపడే ధోరణిలో,

"అది కాదోయ్ ! గుడ్డలు కాస్త జాగ్రత్తగా ఉతుక్కోరూ ? .... మరీ అంత గుడ్డిగా బండకేసి బాదితే, చిరిగిపోక ఏమి చేస్తాయి !" అన్నాను.

"సరే ! జాగ్రత్తగానే ఉతుకుతానులెండి యికనుంచి" అన్నాడు నారాయణ.

"ఇదిగో మరో విషయం ! ఈసారి గుడ్డలు వారంరోజులలోనే తీసుకురావాలి ! .... లేకపోతే వూరుకోను !" అన్నాను డబాయింపుగా.

"అలాగే ! వీలయితే, తప్పకుండా తెస్తానండి."

"వీలయితే అంటే కుదరదు ! .... ఈసారి ఆలస్యంగా గుడ్డలు తెస్తే ఊరుకోను" అన్నాను మరింత గట్టిగా.

"సరే ! అలాగేలెండి !" అని గుడ్డలు (మాసినవి) వేయించుకుని తీసుకుపోయాడు.

అంతే ! మళ్లీ పదిహేనురోజులదాకా వాడు ముఖం చూపించలేదు. వాడి యింటికి వెళ్లి మా గుడ్డలసంగతి జ్ఞాపకంచేస్తే తప్ప మా గుడ్డలు మళ్లీ మా యింటికి చేరేటట్లు కనిపించటంలేదు. కానీ ప్రతిసారీ (వాడొక ఆఫీసర్ అయినట్లు) వాడింటిచుట్టూ నే నెలా తిరుగుతాను ?

"ఏమిటి చేయడం !" అని ఒకరోజు యింట్లో కూర్చుని ఆలోచించాను. నాకు ఏమి చేయటానికీ తోచలేదు. వాడిని మాన్పించి, మరొకణ్ణి కుదుర్చుకున్నా వాడుమాత్రం సరిగా గుడ్డలు తెస్తాడని నమ్మక మేమిటి ? కనుక అదేమీ లాభంలేదు ! .... వాడినే దారికి తీసుకురావాలి. కానీ, వాడు చెప్పిన మాట వినటంలేదే ! అయినా తప్పదు. ఆఫీసుకు మంచిబట్టలు వేసుకెళ్లాలంటే, ఆత్మాభిమానం చంపుకుని, వాడికి కబురు పంపిస్తే తప్పితే, గుడ్డలు యింటికి చేరేఉపాయం కనిపించలేదు. కానీ ఎవరిచేత కబురు చేస్తాను ? మా కుర్రవాణ్ణి పంపిద్దామంటే, వాడికి గట్టిగా మాట్లాడటం చేతకాదు. పోనీ, ప్యూను నెవరినన్నా పంపిద్దామంటే, నా చేతిలో బంట్రోతులు ఎవరూ ఉండరు. అందువలన నేనే (కాసేపు బంట్రోతు ననుకుని) ఆ నారాయణ దర్శనం చేసుకుని, 'ఈ దీనుణ్ణి కనికరించు' అని మొరపెట్టుకోవాలి.

"ఛీ! ఛీ! వెధవపని ! వాడింటికి నేను వెళ్లే దేమిటి ! వాడే, నా కాళ్లముందు వచ్చి వాలాలి కానీ, నేను వాడింటికి మళ్లీ వెళ్లకూడదు. లోగడ వాడింటికి వెళ్లివచ్చింది చాలు !" అని మనస్సులో అనుకున్నా, "వీడి దుంపతెగ! వాడింటికి వెళ్లి విషయం కనుక్కోకపోతే, మరీ ఆలస్యం చేస్తాడు" అని మనస్సులో భయం పీక్కుతింటున్నది.

నేను 'యేమి చేద్దామా' అని ఆలోచిస్తూ ఉండగానే, శ్రీమతి కాఫీ తీసుకువచ్చి యిచ్చింది.

"ఏమిటండీ ! ఆలోచిస్తున్నారు ?" అంది.

"ఏమీలేదు ! చాకలివాడిసంగతే ఆలోచిస్తున్నాను" అన్నాను.

"దీనికి ఆలోచించటం దేనికి ? ఇంకొక డెవరయినా ఉంటే చూడండి !" అంది.

"సరే, అలాగే !" అని చెప్పి డ్రస్‌చేసుకుని చాకలివాడింటికి వెళ్లి గట్టిగా కేకలేసి, అక్కడి నుంచి, బజారుకు వచ్చాను.

అక్కడ ఒక 'లాండ్రీ' షాపు కనిపించింది. అది చూడగానే నాకు చటుక్కున "వీడికి గుడ్డలు వేస్తే బాగుంటుంది" అనిపించింది. వెంటనే షాపులోకి వెళ్లాను.

"నీ పేరేమిటి ?" అని అడిగాను.

"కోటయ్య" అని చెప్పాడు.

"ఏమీ లేదు ! బ్రాడీపేటలో, ఫలానీ లైనులో ఉంటున్నాము. పదోనెంబరు యిల్లు. మాకు గుడ్డలు ఉతకటానికి యింటికి వచ్చి తీసుకు వెళ్లేవాడు కావాలి ! నువ్వు రాగలవా ?" అన్నాను.

"అలాగే" అన్నాడు. నేను ఊరుకోలేక "ఈ చాకలివాళ్లతో పెద్ద పేచీగా ఉందోయ్ ! మా



"ఏవిటేే!
ఇంట్లో
అమృతాంజనం
లేదా?
నా తలనొప్పి ఎలా తగ్గుతుంది?"

ఏమో ఎప్పుడు అవసరమొస్తుందో ఎప్పుడూ అమృతాంజనం దగ్గర వుంచుకోవటం ఉత్తమం. అమృతాంజనం యింట్లో వుందంటే మీరు నిశ్చింతగా వుండవచ్చు.




అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

IWT-AM 1881

ఏన్విల్
క్రిమిసంహారక ఆయింట్‌మెంట్

మొటిమలను, కురుపులను 'ఏన్విల్' మాన్పును.
'ఏన్విల్' కోతలకు, ఒరుపుళ్లకు, రక్కులకు కూడా అమోఘంగా పనిచేయును.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్.
(ఇంగ్లండులో స్థాపితం)




JWT-ANV-5313 RTE
AN 3


# చాకలివాడు

ఇంట్లో గుడ్డలు ఉతికేందుకు ఒకణ్ణి కుదుర్చుకున్నాము. వాడి దుంపతెగ! వాడు పదిహేను రోజులయినా గుడ్డలు తీసుకురాడోయ్!" అన్నాను మాట వరుసకి.

"మీ యింట్లో యెవరు ఉతుకుతున్నా రేమిటి?"

"నారాయణ అని ఉన్నాడులే!"

"వాడా సార్! వాడు ఎప్పుడూ అంతేలెండి! ఆలస్యం చేయకుండా గుడ్డలు తీసుకురాడు. వాడిని మాన్పిస్తే ఏమిలెండి. మంచిపనిచేశారు. వా దగ్గర ఆలస్యం చేయడం అంటూ ఉండదు. మీరే చూస్తారుగా!" అన్నాడు.

"సరే, ఈరోజే, బట్టలు వేయించుకోవటానికి రా?" అని చెప్పి, యింటికి వచ్చేశాను.

కాసేపటిలో సైకిలుమీద కోటయ్య వచ్చి మా బట్టలు వేయించుకు వెళ్లాడు. 'అమ్మయ్య! బ్రతికిపోయాము. ఇక గుడ్డలు త్వరగానే వస్తాయి' అంటూ మా ఆవిడ నిట్టూర్చింది. నాకూ కాస్త 'రిలీఫ్' కలిగినట్లు అయింది.

మర్నాడు నారాయణ మా గుడ్డలు తీసుకువచ్చి యిచ్చాడు. వాడు రాగానే,

"ఇక నువ్వు నీ డబ్బులు లెక్కచూసుకుని తీసుకుపోవచ్చును" అన్నాను.

"అదేమిటండీ? అలా అంటూరు."

"నీ బాధ పడలేక, లాండ్రీలో గుడ్డలు వేశాను" అన్నాను కోపంగా.

"ఏ లాండ్రీలో నండీ?"

"ఎవడో కోటయ్యట! వాడికి వేశాను"

"వాడికి ఎందుకు వేశారండీ! నాతో ముందు చెప్పకపోయినారా!" అన్నాడు నారాయణ.

"ఏమి అలా అన్నావు?"

"వాడు మా బాబాయి కొడుకేనండి. వాడికీ నాకూ పోటీ! .... సరే, దానికేమిటిగానీ, గుడ్డలు మళ్లీ ఎప్పుడు తీసుకువస్తానని చెప్పాడు?" అని అడిగాడు.

"ఒక వారంరోజుల్లో తెస్తానన్నాడు."

"వట్టిది! ఇరవై రోజులయినా, మీకు బట్టలు తిరిగి రావు. వాడు యిదివరలో కొంతమంది బట్టలు పారేశాడండి? వాడంటే, ఊళ్లో ఎవరికీ నమ్మకం లేదు. మీకు గుడ్డలు వేయటానికి అంతకంటే మరొకడు దొరకలేదుటండీ!" అన్నాడు నారాయణ.

"ఏమిటోయ్! నువ్వు చెప్పేదంతా నిజమేనా!" అంది మా ఆవిడ ఆదుర్దాగా.

"నిజమేనండీ! అబద్ధం చెప్పవలసిన అవసరం నాకేమొచ్చిందండి?" అన్నాడు నారాయణ.

"అయితే, యేమి చేయమంటావ్?"

"ఏమీలేదు! ఇవేళే మీ గుడ్డలు మళ్లీ తిరిగి వచ్చే ఉపాయం ఆలోచించుకోండి."

"సరే, అలాగే! నువ్వు మళ్లీ రేపో, ఎల్లుండో కనిపించు" అన్నాను.

ఇంతకీ నారాయణమీద కోటయ్య చెప్పిన మాటలు నమ్మడమా! .... లేక కోటయ్య గురించి నారాయణ చెప్పింది నమ్మడమా? ఏమిటి చేయడం?

★